మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



సీఎం పర్యటనకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

వనపర్తిటౌన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : మార్చి, 2న రాష్ట్ర ముఖ్యమంత్రి వనపర్తి జిల్లా పర్యటనను విజయవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఏర్పాట్లపై గురువారం ఐ.డి. ఒ .సి సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 2న రాష్ట్ర ముఖ్య మంత్రి వనపర్తి జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని, పర్యటనను విజయవంతం చేసేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రారంభోత్సవాలకు శిలా ఫలకాల ఏర్పాటు, బహిరంగ సభకు కావలసిన ఏర్పాట్లను చర్చించారు. బహిరంగ సభకు విచ్చేసే ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు చేసుకోవాలని ఆదేశించారు. పారిశుధ్యం, తాగునీరు బాధ్యతలను మున్సిపల్ కమిషనర్ కు అప్పగించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో, జిల్లాలో జరిగిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రసంగించనున్న నేపథ్యంలో మహిళా సమాఖ్య, మెప్మా మహిళలను సభాస్థలాకి సురక్షితంగా తరలించి తిరిగి వారి ఇళ్లకు పంపించడానికి అధికారులు, సిబ్బందికి బాధ్యతలు అప్పగించారు. మండలాల వారీగా బస్సులు కేటాయించడం జరిగిందని సభకు వచ్చే వారికి భోజనం, మంచినీరు, మజ్జిగ వంటి కనీస సౌకర్యాలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి సంచిత్ గంగ్వార్, యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, పి.డి. డిఆర్డీఓ ఉమాదేవి, జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఒలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలను పెంపొందించాలి

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: జిల్లాలో ఉపాధి అవకాశాలను పెంపొందిస్తూ, రుణ మంజూరు ప్రక్రియను వేగవంతం చేసి ఆర్థిక అభివృద్ధిని సాధించేందుకు బ్యాంకర్లు, అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు.గురువారం ఐ.డి.ఓ.సి వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా స్థాయి బ్యాంకర్ల సమన్వయ సమావేశం నిర్వహించారు. మార్చి 2న రాష్ట్ర ముఖ్యమంత్రి వనపర్తిజిల్లాకు రానున్న నేపథ్యంలో ఉద్యోగమేళా, రుణమేళా స్టాల్స్ ఏర్పాట్లపై అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో విద్యా,గృహరుణాల మంజూరు తక్కువగా ఉండటంతో, వీటిని గణనీయంగా పెంచేలా బ్యాంకర్లు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. రుణ పంపిణీలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు రుణాలను త్వరగా మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. మార్చి 2న ముఖ్యమంత్రి వనపర్తిజిల్లాకు రానుండగా, వనపర్తిలో ఉద్యోగ మేళా,రుణ మేళా నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మార్చి 1న ఉద్యోగ మేళా నిర్వహించి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగఅవకాశాలు కల్పించనున్నట్లుపేర్కొన్నారు. ఈమేళాకు జిల్లానుండి ఎక్కువ మంది యువకులు హాజరయ్యేలా విస్తృత ప్రచారం చేయాలని,గ్రామ,మండలస్థాయిలో సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. రుణ మేళా కోసం బ్యాంకర్లు అన్నిఏర్పాట్లు పూర్తిచేయాలని, రుణ మంజూరు లక్ష్యాలు,ఇప్పటివరకు మంజూరైన 200 కోట్ల రుణాల వివరాలను సమగ్రంగా సిద్ధం చేయాలని ఆదేశించారు.డిసెంబర్ 2024 నుండి ఫిబ్రవరి 2025 వరకు మంజూరైన రుణాలపై పూర్తి స్థాయి నివేదిక రూపొందించి, ఈ సాయంత్రంలోపు సమర్పించాలని సూచించారు.రుణమేళా,ఉద్యోగ మేళాకోసం ప్రత్యేకంగా స్టాళ్లఏర్పాటు చేయనున్నామని, ముఖ్యమంత్రి వీటిని సందర్శించి లబ్ధిదారులకు స్వయంగా చెక్కులను, ఉద్యోగ నియామక పత్రాలు అందజేయనున్నారని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పోటెన్షియల్ లింకిడ్ క్రెడిట్ ప్లాన్ బుక్ విడుదల చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లా మొత్తం రుణ సామర్థం రూ.57,43,98.43 లక్షలుగా అంచనా వేయబడిందని తెలిపారు. వ్యవసాయం కోసం రూ. 2,99,856.66 లక్షలు, దీర్ఘకాలిక పెట్టుబడులు, వ్యవసాయ మౌలిక సదుపాయాలకు రూ.1,94,657.34 లక్షలు రూపాయలు కేటాయించగా, ఎంఎస్ఎంఈ రంగానికి రూ.6,06,000 లక్షల రూపాయల అంచనా వేశారని, ఇతర ప్రాధాన్యతా రంగాలకు రూ.19,284.43 లక్షలుగా రుణ సామర్థ్యాన్ని నిర్ణయించారని తెలిపారు. ఈ సమావేశంలో డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగరావు, ఎల్ డి ఎం అయ్యపురెడ్డి, నాబార్డ్ డీడీఎం మనోహర్ రెడ్డి, జి.యం ఇండస్ట్రీస్ రామలింగేశ్వర్ గౌడ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రమేష్ బాబు, చేనేత సహాయ సంచాలకులు గోవిందయ్యా, మత్స్య శాఖ అధికారి షకీలా భాను, పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల సంబంధిత అధికారులు, బ్యాంకు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉత్కంఠ..

టన్నెల్‌లో కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్

- ఆరు రోజులైనా ఆచూకీ అందలే..
- ఆశలు గల్లంతేనా..?
- ఎప్పుడు ఏం జరగుతుందో తెలియని పరిస్థితి
- టన్నెల్ మొత్తం బురద, మట్టి
- నిరంతరంగా ఊడిపడుతున్న మట్టిపెల్లలు
- మరో రెండు రోజులు

సహాయక చర్యలు కొనసాగే అవకాశం

టన్నెల్‌లోకి చేరుకున్న సహాయక బృందాలు

మహబూబ్‌నగర్‌బ్యూరో,నాగర్‌కర్నూల్ ప్రతినిధి,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద శ్రీశైలం ఎడమగట్టు కాలువ టన్నెల్‌లో చిక్కుకున్న 8మంది కాపాడేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నది. 10మీటర్ల టన్నెల్‌లో 8మీటర్ల బురద చేరుకోవడంతో సహాయక చర్యల కు అంతరాయం ఏర్పడుతుంది. టన్నెల్ మొత్తం మట్టి బుర దతో నిండిపోయిందని తీసే కొద్దీ మట్టి పెచ్చులు ఊడిపడుతుండడంతో ఏం చేయలేని పరిస్థితి నెలకొన్నదని నిపుణులు చెబుతున్నారు. కార్మికులపై అధికారులు ఆశలు వదులుకున్న ట్లు తెలుస్తోంది. గురువారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ మల్లురవి,మాజీ రాజ్యసభ సభ్యులు వీహెచ్ స్థానిక ఎమ్మెల్యే సహాయక చర్యలను పర్యవేక్షించారు. ప్రమాదం జరిగి ఆరు రోజులు కావడంతో వారు బ్రతికే ఉంటారా? అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సొరంగంలో భారీ ఎత్తున మట్టి కూలడం, నీరు, బురద చేరడంతో ప్రాణాలతో ఉండే అవకాశం తక్కువని భావిస్తున్నారు. వారంతా బురద లోనే టన్నెల్ బోరింగ్ మెషీన్ (టీబీఎం) చుట్టూ కూరుకుపో యి ఉండొచ్చని అనుమానిస్తున్నారు.ఒకవేళ ప్రమాదంలో గాయపడినా నీళ్లు, ఆహారం లేకుండా జీవించడం కష్టమని చర్చించుకుంటున్నారు. కాగా, ఈనెల 22న ఉదయం 8:30 గంటలకు జరిగిన ఈ ప్రమాదం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ప్రమాదంపై ప్రధాని నరేంద్ర మోదీ సైతం ఆరా తీస్తున్నారు. మూడ్రోజుల క్రితం సీఎం వంత్ రెడ్డికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకోగా.. బుధవారం నాడు రేవంత్ రెడ్డితో సమావేశంలోనూ ప్రధాని మోదీ టన్నెల్ ప్రమాదంపై ఆరా తీశారు.నేటి నుంచే..కాగా, కార్మికులను కాపాడేందుకు టన్నెల్ బోరింగ్ మిషన్ అడ్డంకిగా మారడంతో దాన్ని కట్ చేయాలని అధికారులు నిర్ణయించారు. కటింగ్ పనులు ప్రారంభం కానున్నాయి. ప్రమాదం జరిగినప్పుడు మిషన్ భారీగా దెబ్బతింది. ఆ తర్వాత ఒత్తిడితో దాని వ్యర్థాలు ముందుకు తోసుకువచ్చాయి. దాన్ని దాటి వెళ్తే గాని కార్మికులను కాపాడే ప్రయత్నాలు ఫలించవు. అయితే ప్రమాదం జరిగిన మూడో రోజునే వాటిని తొలగించేందుకు కట్టర్లు, జనరేటర్లు తీసుకెళ్లారు. అయితే కట్ చేసేందుకు జయప్రకాశ్ అసోసియేట్స్ యాజమాన్యం ఒప్పుకోలేదు. భారీ ఖర్చుతో కూడుకోవడం, టీబీఎంను కట్ చేస్తే తిరిగి పనులు ప్రారంభించడం కష్టమవుతుందని భావించారు. కానీ, ఆ సంస్థ ఛైర్మన్ జయప్రకాశ్ గౌర్ ఢిల్లీ నుంచి ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంత్రులు, అధికారులు, కంపెనీ ప్రతినిధులు, సహాయ బృందాలతో చర్చల అనంతరం టీబీఎంను కట్ చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు పనులు ప్రారంభం కానున్నాయి.

ఎస్ఎల్‌బిసీ పై మాట్లాడే నైతిక హక్కు

బీఆర్ఎస్ నాయకులకు లేదు

721 కోట్ల శంకుస్థాపనలకు శ్రీకారం , మార్చి 2వ తేదీన వనపర్తికి రానున్న ముఖ్యమంత్రి

సీఎం సభ స్థలిని పరిశీలిస్తున్న ఎంపి మల్లు రవి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు కేటీఆర్, ఎస్ఎల్‌బిసీ పై మాట్లాడే నైతిక హక్కు వారికి లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. విలేకరుల సమావేశంలో మాట్లాడిన మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ డాక్టర్ మల్లురవి, ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తికి వస్తున్న సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల ఏర్పాట్లను గురువారం ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే మేఘారెడ్డిలు పరిశీలించారు. మొదటగా హెలిపాడ్ ఏర్పాట్లను పరిశీలించిన వారు అనంతరం పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించే బహిరంగ సభాస్థలి,జూనియర్ కాలేజీ ఆవరణలో ఏర్పాటుచేసే శంకుస్థాపనల ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ సీఎంగా పదవి చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి తాను చదువుకున్న ఊరికి తొలిసారి రానున్నారని తెలిపారు.14నెలల కాలంలో వనపర్తిలో రూ.397 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించారన్నారు. మార్చి 2 తేదీనా రూ.721 కోట్లకు సంబంధించి శంకుస్థాపనలు చేయబోతున్నారని వనపర్తిలో వెంకటేశ్వర స్వామి టెంపుల్ అభివృద్ధికి రూ.1 కోటితో, శంకుస్థాపన చేయనున్నారన్నారు.రూ.257 కోట్లతో హాస్పిటల్ నిర్మాణానికి, రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేయనున్నారని, రూ.60 కోట్లతో తాను చదువుకున్న -మిగతా3లో..

కోనేరులో పడిన గురుకుల విద్యార్థి కోసం

ఎన్‌డిఆర్ఎఫ్ బృందం రాక

- దాదాపు 100 ఫీట్ల మేర నీటిని మోటార్ల సహాయంతో బయటికి తరలించిన కనిపించని విద్యార్థి ఆచూకీ..
- కోనేరులోకి వెళ్లి గాలింపు చర్యలు చేపట్టిన ఎన్‌డిఆర్ఎఫ్ బృందం..
- రెండో రోజు కొనసాగానున్న ఇండియా బృందం గాలింపు చర్యలు..

కోనేరులోకి దిగుతున్న ఎన్‌డిఆర్ఎఫ్ కేంద్ర బలగాలు

వెల్దండ, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: వెల్దండ మండల పరిధిలోని గుండాల శ్రీ అంబ రామలింగేశ్వర స్వామి కోనేరులో జారిపడిన గురుకుల విద్యార్థి ఒమేష్ ఆచూకీ కోసం కొనేరులోని దాదాపు 100 ఫిట్ల నీటిని మోటార్ల సహాయంతో బయటికి తరలించిన విద్యార్థి ఆచూకీ లభించకపోవడంతో అధికారులు ఎన్‌డిఆర్ఎఫ్ బృందం సేవల అవసరం ఉన్నట్లు గుర్తించి జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం అందజేశారు.గురువారం మధ్యాహ్నం సమయంలో ప్రత్యేక వాహనాల్లో 20మందితో కూడిన ఎన్‌డిఆర్ఎఫ్ కేంద్ర బలగాల రిస్క్యూటి మ్ కోనేరువద్దకు చేరుకుంది. కోనేరు -మిగతా3లో..

మరో రెండు రోజుల్లో

ఆపరేషన్ పూర్తి చేస్తాం

- మూడు నెలల్లో తిరిగి సొరంగం పనులు ప్రారంభిస్తాం
- టీబీఎం శకలాలను తొలగింపు చర్యలు వేగవంతం
- మీడియాతో మంత్రి ఉత్తమ్, ఎంపీ మల్లురవి

మీడియాతో వివరాలు వెల్లడిస్తున్న మంత్రి ఉత్తమ్, చిత్రంలో ఎంపీ మల్లురవి, వీహెచ్,ఎమ్మెల్యే వంశీకృష్ణ

నాగర్‌కర్నూల్ ప్రతినిధి,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: దేశంలోనీ నిష్ణాతులతో రెండు మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేపట్టనున్నట్లు, మూడు నెలల్లో తిరిగి సొరంగ పనులు ప్రారంభించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎస్ఎల్‌బిసి క్యాంప్ కార్యాలయం వద్ద మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,పార్లమెంట్ సభ్యులు మల్లురవి,అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, మాజీ రాజ్యసభ సభ్యుడు వీహెచ్ హనుమంతరావుతోకలిసి, మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూగురువారం ఉదయం దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ప్లాస్మా కటింగ్ నిష్ణాతుల బృందాన్ని చర్యల్లో భాగం చేసినట్లు సహాయక చర్యలు వేగవంతం అయ్యాయని వివరించారు. రెండుమూడు నెలల్లో ఎస్ఎల్బీసీ సొరంగ పనులను ప్రారంభించడం తన యొక్క దృఢ సంకల్పం అని వివరించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ప్రమాద ఘటనలో టన్నెల్‌లో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మార్గాన్వేషణను ముమ్మరం చేసినట్లు వెల్లడించారు. టన్నెల్‌లో ఉన్న నీటిని భారీ పంపులతో బయటికి పంపడం, బురదను తీసివేయడం, ద్వారా టీబీఎం ముందుభాగం చెరుకోనున్నట్లు తెలిపారు. టీబీఎం చివరి భాగాలను గ్యాస్ కట్టర్లు, ప్లాస్మా కట్టర్లతో తొలగించనున్నట్లు మంత్రి వివరించారు. రెండు మూడు రోజుల్లో రెస్క్యూ ఆపరేషన్ పూర్తి చేయనున్నట్లు, తిరిగి సొరంగ పనులు రెండు మూడు నెలల్లో ప్రారంభించనున్నట్లు వివరించారు ఆర్మీ ,నేవీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్,బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్, ర్యాట్ హోల్ మైనర్స్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, రాబిన్సన్ మైనింగ్ ప్రతినిధులు, మెగా, నవయుగ, కంపెనీల బృందాలు నిరంతరం సమన్వయంతో సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. టీబీఎం మిషన్, శిథిలాలను, బురదను సొరంగంలో ప్రమాద స్థలం నుంచి బయటికి తేవడం జరుగుతుందని, తెలిపారు. ప్రమాదం జరిగినప్పటి నుంచి రాష్ట్ర మంత్రులు నిరంతరం సహాయక చర్యలపై సమీక్షలు నిర్వహిస్తూ సహాయక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. సహాయక చర్యలకు ఆటంకంగా మారిన బురద నీటిని తొలగించే ప్రక్రియను మరింత స్పీడ్ పెంచారన్నారు. దేశంలోని మైనింగ్ ప్రమాదాలలో నిష్ణాతులైన వారి సేవలను వినియోగించుకుంటూ, వారి సలహాలు సూచనలు తీసుకుంటూ సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ సహాయక చర్యల్లో దేశంలోని మైనింగ్ రెస్క్యూ సిబ్బంది, ఇండియా బోర్డర్స్ ఆర్గనైజేషన్ సేవలను వినియోగించుకుంటున్నట్లు, తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై రెస్క్యూ టీంలు దృష్టి సారించాయని, సహాయక చర్యల్లో ఎక్కడ రాజీ పడకుండా రాష్ట్ర ప్రభుత్వం రెస్క్యూ టీం లకు వెసులుబాటు కలిపించిందన్నారు ఆర్మీ నేవీ ఎన్డీఆర్ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్, సింగరేణి కాలరీస్ అండ్ మైనింగ్ ప్రతినిధుల బృందం, ర్యాట్ హోల్ మైనర్ సేవలను వినియోగించుకొని పూర్తి ప్రణాళికతో రెండు, మూడు రోజుల్లో సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు.అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వాహణ శాఖా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, నాగర్ కర్నూలు కలెక్టర్ బాధవత్ సంతోష్ జిల్లా ఎస్.పి గైక్వాడ్ రఘునాథ్,టి.ఎస్.ఎస్.పి.డి.సి.ఎల్.సి.యం.డి ముషారాఫ్ అలీ, ఢిల్లీ నుంచి వచ్చిన ఆర్మీ అధికారులు కల్నల్ బ్లాక్ స్మిత్ మెహ్రో, జెపి కంపెనీ ప్రతినిధులు జరుగుతున్న సహాయక చర్యలపై ఉదయం జెపి కంపెనీ బేస్ క్యాంపులో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- మార్చి 5 నుండి 25 వరకు పరీక్షల నిర్వహణ
- హాజరుకానున్న 22483 మంది విద్యార్థులు
- ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా

పరీక్షల నిర్వహణ : జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : మార్చి 5 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. గురువారం ఆమె కలెక్టర్ కార్యాలయంలో మినీ సమావేశ మందిరం లో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ విషయమై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. మార్చి 5 నుండి మార్చి 25 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు పరీక్షలు జరగనున్నాయని తెలిపారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరగనున్నాయని తెలిపారు. జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి,రెండవ సంవత్సరం పరీక్షలకు 22 483 మంది విద్యార్థినీ,విద్యార్థులు హాజరు కానున్నట్లు అధికారులు వివరించారు ఇంటర్ మొదటి సంవత్సరం జనరల్ 8916 మంది, ఒకేషనల్ 2006 మంది మొత్తం 10922 మంది,రెండవ సంవత్సరం జనరల్ (రెగ్యులర్) 8226, ఒకేషనల్ (రెగ్యులర్) 1721 మంది విద్యార్థులు,మొత్తం 9947 మంది విద్యార్థులు, జనరల్ (ప్రైవేట్) 1459 మంది, ఒకేషనల్ (ప్రైవేట్) 155 మంది మొత్తం 1614 మంది, రెండవ సంవత్సరం రెగ్యులర్, ఒకేషనల్ జనరల్, ప్రైవేట్‌గా మొత్తం 11561 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. ఇంటర్ పరీక్షల కోసం 36 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 14,తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాలలో ఒకటి,తెలంగాణ మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాలలో 2, ఉన్నత పాఠశాలల్లో 6, ప్రైవేట్ అన్ ఎయిడెడ్ జూనియర్ కళాశాలల్లో 13 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు ఈ సందర్భంగా కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పలు సూచనలను, ఆదేశాలను జారీ చేస్తూ పరీక్షల సందర్భంగా 144 వ సెక్షన్ విధించాలని, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రం చుట్టూ జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్షలు నిర్వహించే మార్చి 5 నుండి 25 వరకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఇవ్వాలని, సీసీ కెమెరాల మధ్య పరీక్షలు నిర్వహించనున్నందున విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. అదేవిధంగా పరీక్షల సమయంలో పరీక్ష కేంద్రాలలో తాగునీరు, లైటింగ్, ఫర్నిచర్, ఫ్యాన్‌లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఫస్ట్ ఎయిడ్, ఏఎన్ఎం లను, మందులు ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. ఆర్టీసీ అధికారులు గ్రామీణ ప్రాంతం నుండి అలాగే పట్టణ ప్రాంతాలలో సరైన బస్సులు నడపాలని, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.. పోస్టల్ అధికారులు ప్రశ్నపత్రాలు భద్రంగా డిపాజిట్ చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా నిర్వహించేలా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సంబంధిత శాఖల అధికారులను కోరారు. ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పరీక్షలను సవ్యంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు. పరీక్షా కేంద్రంలోకి ఎవరికి సెల్ ఫోన్‌లు అనుమతి ఉండదని స్పష్టం చేశారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్.పి.రాములు, ఆర్‌డిఓ నవీన్, నగర కమిషనర్ మహేశ్వర్ రెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి పార్థ సారథి,జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారిణి కౌసర్ జహాన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్, ఆర్టీసీ, సమాచార, పోస్టల్, తదితర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

మొదటి దశలో ఇండ్లు నిరుపేదలకు ప్రాధాన్యం

మోడల్ హౌస్ విలేజ్ దేపల్లెలో అవగాహన సదస్సు

అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

నవాబుపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ మండల పరిధిలోని మోడల్ హౌస్ విలేజ్‌గా ఎన్నికైన దేపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను మొదటగా నిరుపేదలకే పారదర్శకంగా ప్రాధాన్యం ఇచ్చి ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేపల్లిలో రెవెన్యూ, డివై ఈ హౌజింగ్, అధికారుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రజలకున్న అపోహలగురించి వివరించారు. ఎంపీడీవో జయరాం నాయక్ ఇందిరమ్మండ్ల హౌసింగ్ డివై ఈఈ, పారదర్శకంగా ఇందిర ఇండ్లు నిర్మాణం జరగాలని మొదటి దశలో అత్యంత నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లలో తొలి ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు. కేటాయించిన ఇందిరమ్మ ఇళ్లనిర్మాణానికి పేద, మధ్య తరగతి ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై గృహ నిర్మాణశాఖ మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను సహకారం చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు చేస్తుందని ఈ విధంగా ఈ సందర్భంగా తెలియజేశారు. కార్యక్రమంలో దేపల్లి ప్రజా ప్రతినిధులు వెంకటేష్ గౌడ్ గ్రామ ప్రజలు మండల అధికారులు పాల్గొన్నారు.

20ఏళ్లుగా కొనసాగుతున్న అన్నదానం

బాల పరమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

ఆత్మకూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణం లోని బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో గురువారం రోజు మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివ భక్తులకు, ఉపవాస దీక్షాపరులకు బంగారు భాస్కర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివమాల దారులకు, ఆత్మకూరు పట్టణంతో పాటుగా వివిధ గ్రామాలలో ఉపవాస దీక్షలు కొనసాగించిన శివభక్తులకు ప్రత్యేకంగా గత20 సంవత్సరాలనుండి నిరవధికంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా నిర్వాహకులుబంగారు భాస్కర్ విలేకరులకు తెలిపారు. గురువారంరోజు బలబ్రమేశ్వర స్వామి దేవాలయంలో పూజారి కరుణాకరయ్యఆధ్వర్యంలో ప్రత్యేక మహారుద్రాభిషేకం మంగళహారతి నిర్వహించిన అనంతరం అన్నదానాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో అన్నదాన నిర్వహకులు బంగారు భాస్కర్‌తో పాటుగా, ప్రకాష్ , పరిమళ ,విజయలక్ష్మి తదితరులతో పాటుగా వందలాదిమంది శివ స్వాములు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే

కొత్తకోట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : కొత్తకోట మండలం, కానాయపల్లి గ్రామంలో బక్క గోవర్ధన్ మాతృమూర్తి బక్క నర్సమ్మ ఇటీవల స్వర్గస్తులైనారు, గ్రామ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాజీపార్లమెంట్ సభ్యులు, వనపర్తి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి కానాయపల్లిలో వారి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. వారికుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ ధైర్యం చెప్పారు. తదనంతరం వారికి ఆర్థిక సాయం అందజేశారు. అలాగే అదేగ్రామంలో సవరయ్య అనారోగ్యంతో ఉండగా వారి ఇంటికివెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వనపర్తిజిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ వామన్‌గౌడు, కానాయపల్లి మాజీసర్పంచ్ పోతులపల్లి యాదయ్యసాగర్, రాజు, రవీందర్‌గౌడ్, రఘువర్ధన్‌రెడ్డి, కర్రేనరసింహా, హోటల్ రాజు, వెంకటేష్, రవీందర్‌గౌడ్, కుర్మయ్య, నక్కలశాంతన్న, రాములు, గోపాల్‌రెడ్డి, ధనుష్, డీకే లక్ష్మణ్, ఇశ్రాయిల్, రాజు, బాబు, వెంకటేశ్వర్లు, రాసమోని డీలర్ శ్రీనివాసులు, ఉప్పరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉపవాస దీక్ష భక్తులకు అన్నదాన కార్యక్రమం

భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

నవాబుపేట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : శివరాత్రి పర్వదినాన్ని ముగించుకొని మల్లన్న స్వామి ఆలయ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఉపవాస దీక్ష భక్తులకు అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నూతనంగా మల్లన్న స్వామి ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు శివ స్వాములకు గ్రామ ప్రజలకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి శివయ్య అనుగ్రహం కొల్లూరు గ్రామ ప్రజల పైన సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండేలా దీవించాలని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు గ్రామ ప్రజల ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు మహమ్మద్ ఖాజామైనోద్దీన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణయ్య కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, కృష్ణయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి, ఎండి జహంగీర్ కాంగ్రెస్‌పార్టీ గ్రామకార్యదర్శి, నరసింహ ముదిరాజ్ యూత్ కాంగ్రెస్ నాయకులు సేవ్యనాయక్ ఎస్టీ సెల్‌మండల అధ్యక్షులు మల్లయ్య యాదవ్, లైట్ల రమేష్, చేన్నయ్య, ఎరుకలి యాదయ్య రమేష్, రాము, పాల్కొండ ప్రసాద్, లింగం యువకులు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామాలలో నేరాల కట్టడికి

సీసీ కెమెరాలు ఎంతో అవసరం :ఎస్సై సురేష్

గ్రామంలో సిసి కెమెరాలపై గ్రామస్తులకు అవగాహన

అమరచింత, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరాలు అరికట్టడంలో ఎంతో దోహదపడతాయని ఎస్సై, సురేష్ అన్నారు. గురువారం అమరచింత మండలంలోని కృష్ణం పల్లి గ్రామంలో సిసి కెమెరాలు, సెంటర్ లాకింగ్ సిస్టం గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడిపి జరిమానా తో పాటు జైలు శిక్ష ఉంటుందని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామ ని ఆయన తల్లిదండ్రులను హెచ్చరించారు. అలాగే వాహనదారులు ప్రయాణించే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన వాహనదారులను కోరారు. గ్రామాల లో ఉన్న దేవాల యాలకు దొంగతనాలు జరగకుండా సెంటర్ లాకింగ్ సిస్టమును వాడాలని, అలాగే గ్రామాలలో గురు తెలియని అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

ఫిస్ట్ ఫుల్ ఆఫ్ రైస్ అనే బెస్ట్ ప్రాక్టీస్‌లో భాగంగా అనాథాశ్రమానికి బియ్యం, పండ్ల పంపిణీ

బియ్యం పంపిణీ చేస్తున్న కళాశాల సిబ్బంది

మహబూబ్‌నగర్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్‌లోని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల అటానమస్ వృక్ష శాస్త్ర విభాగం గురువారం బెస్ట్ ప్రాక్టీస్‌లో భాగంగా ఏనుగొండలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నడపబడుతున్న సన్నిధి అనాథాశ్రమంలో అనాథ పిల్లలకు ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల వైస్ ప్రిన్సిపాల్, వృక్ష శాస్త్ర విభాగాధిపతి అయిన అమీనా ముంతాజ్ జహాన్ మాట్లాడుతూ వృక్షశాస్త్ర విభాగం బెస్ట్ ప్రాక్టీస్‌లో భాగంగా "ఫిస్ట్ ఫుల్ ఆఫ్ రైస్" అనే నినాదంతో బియ్యం సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా ఎన్టీఆర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు సేకరించిన బియ్యాన్ని, పండ్లను ఉచితంగా అనాథాశ్రమంలోని అనాథ పిల్లలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వృక్ష శాస్త్ర అధ్యాపకులు డాక్టర్. కే. సుధీర్, డా.ఐ. శ్రీవాణి, డా.కే. శ్వేతా రాణి, డా.ఎస్.త్రివేణి సుకీర్తి పాల్గొన్నారు.

ముగిసిన మునిరంగస్వామి జాతర

- వారం రోజుల పాటు సాగిన బ్రహ్మోత్సవాలు
- వేల సంఖ్యలో హాజరైన భక్తులు
- కన్నులపండువగా రథోత్సవ, శకటోత్సవాలు
- శకటోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే జీఎంఆర్

రథోత్సవానికి హాజరైన అశేష భక్తజనం

భూత్పూర్ మునిరంగస్వామి శకటోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి

భూత్పూర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త : గడిచిన వారం రోజులుగా ఎంతో వైభవంగా, కన్నులపండువగా జరిగిన భూత్పూర్ శ్రీమునిరంగస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు(జాతర) ముగిశాయి. గత సోమవారం స్వామివారి ఆభరణాల ఊరేగింపుతో మొదలయైన స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం స్వామివారి అపభృత సేవతో ముగిశాయి. గత మంగళవారం నిర్వహించిన రథోత్సవం(తేరు)కు జనం కుప్పలు తెప్పలుగా తరలివచ్చారు. పార్టీలకతీతంగా నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల భక్తులు తండోపతండాలు వచ్చారు. బుధవారం నిర్వహించిన శకటోత్సవాలు(ఎద్దులబండ్ల ప్రదర్శన)వేలాది మంది భక్తుల గోవింద నామస్మరకణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ శకటోత్సవానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరుసటి రోజు గురువారం స్వామివారికి కల్యాణోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. శుక్రవారం స్వామివారి పుట్టసేవ, శనివారం పల్లకిసేవ, ఆదివారం స్వామి వారి ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించారు. సోమవారం స్వామివారి అపభృత సేవతో బ్రహ్మోత్సవాలు ముగిశాయి. మంగళవారం స్వామివారి భారీ ఊరేగింపునకు భక్తులు భారీగా తరలివచ్చారు. భాజా భజంత్రీలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఆభరణాలు నిర్వహించారు. రథోత్సవం, శకటోత్సవాల ఊరేగింపులో ఎమ్మెల్యే జీఎంఆర్‌తో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్‌గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రేకులపాటి భూపతిరెడ్డి, కాంగ్రెస్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు జైదు శ్రీనివాసులు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రావులపల్లి నర్సింహులు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు హరియా నాయక్‌లతో పాటు ఉత్సవాల కమిటీ గడ్డం ఎల్లప్ప, బోరింగ్ నర్సిములు, దెంది లక్ష్మికాంత్‌రెడ్డి, టీవీ రెడ్డి, లాలూ నాయక్, హస్నాపూర్ కొండన్నలతో పాటు బీఆర్ఎస్ నాయకులు టి మురళిధర్‌గౌడ్, సత్తూర్ నారాయణగౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం ప్రేమ్‌కుమార్, గడ్డం రాములు, గడ్డం రాములు, గడ్డం యాదయ్య, సత్తూర్ సురేష్‌గౌడ్, సత్తూర్ రాకేష్‌గౌడ్, మండి ఆటో వెంకటయ్య, గడ్డం బీమాస్వామి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు ఆపాలంటూ సిపిఐ ధర్నా

తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు

ఆత్మకూరు, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని బాబా కాలనీలో అక్రమంగా నిర్మిస్తున్నటువంటి నిర్మాణాలను తక్షణమే నిలిపివేయాలంటూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గురువారం రోజు ఆత్మకూరులోని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నాను దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు మాట్లాడుతూ పట్టణంలోని బాబా కాలనీలో మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమంగా నిర్మాణాలు కొనసాగిస్తున్నాడు అంటూ గత వారం రోజులుగా ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి తదితరులకు ఫిర్యాదులు చేసిన నిలిపివేయడం లేదని ఈ విషయంపై జిల్లా కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేసినట్లుగా ఆయన తెలిపారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన నిర్మాణాలను నిలిపివేయకపోగా తమ పార్టీ ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకు ప్రయత్నించగా తమపై దాడులకు ఇతరులను ఉసిగొలుపుతున్నాడని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. అంతేకాకుండా పట్టణంలోని పలు వెంచర్ల లో అక్రమంగా నిర్మాణాలు కొనసాగిస్తున్న ఉన్నతాధికారులు చర్యలు చేపట్టకపోవడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. పట్టణంలో అక్రమ నిర్మాణాలను అడ్డుకునేందుకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని మాజీ ఎంపీపీ బంగారు శ్రీనివాసులు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని నిలిపివేసి వరకు నిరంతరంగా ధర్నాతో పాటుగా రిలే నిరాహార దీక్షలకు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కుతుబ్ శ్యాంసుందర్, అబ్రహం ,భాస్కర్ ,గీత ,పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

వి.రజని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డి ఎల్ ఎస్ ఏ సెక్రటరీ వి.రజని (ఇన్‌సెట్లో) పాల్గొన్న విద్యార్థులు

వనపర్తి క్రైమ్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : నేటి కాలంలో సైబర్ నేరాలు అధికమవుతున్నాయని తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు అర్జించాలనే మన అత్యాశను సైబర్ నేరగాళ్లు లాభాలుగా మార్చుకుంటున్నారని అత్యాశకు వెళ్లి అపరిచిత వెబ్సైట్లో లాగిన్ అయ్యి బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బులను పోగొట్టుకుంటున్నారని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి.రజని అన్నారు. గురువారం వనపర్తి బాలుర మహాత్మ జ్యోతిబాపూలే వెల్ఫేర్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు. జిల్లా న్యాయ సేవ సంస్థ పనితీరు గురించి ఏ విధంగ సంస్థ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలలో, విద్యార్థులలో చట్టాలపై అవగాహన కల్పిస్తుందో తెలియజేశారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశమైన చట్టాలను వివరించడంలో భాగంగా బాల్యవివాహాల చట్టం పోక్సో యాక్ట్ మోటార్ వెహికల్ యాక్ట్ బాల కార్మికుల చట్టం గురించి తెలియజేశారు. అదేవిధంగా పిల్లలు మొబైల్ లో వీడియో గేమ్స్ ఆడుతూ గుర్తుతెలియని లింక్స్‌ను క్లిక్ చేయరాదని అలా చేయడం వల్ల తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బులను సైబర్ నేరగాళ్లు దోచుకుంటారని తెలియజేశారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. పరీక్షల సమయం కావడంతో ప్రతి ఒక్క విద్యార్థి కూడా క్రమశిక్షణతో చదువుకొని మంచి ఫలితాలను పొందాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ లార్డ్స్ ఉత్తరయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేఘ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

బీసీల హక్కుల కోసం ఉద్యమిద్దాం ..

బీసీలంతా రిజర్వేషన్ల కోసం ఉద్యమించాలి .. తప్పుల కుప్పగా బీసీల కుల గణ

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న గంగన మోని కిరణ్

బిజినేపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ చేసిన ఉద్యమాలు అందరికీ స్ఫూర్తిదాయకమని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగన మోని కిరణ్ అన్నారు. కేసీఆర్, మందకృష్ణ స్ఫూర్తితో బీసీల హక్కుల సాధన ఉద్యమం సాగాలని వారిలాగా పట్టదలతో, కార్యదీక్షతో చేసే ప్రతి ఉద్యమం ఫలితాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. మండల కేంద్రంలో తన నివాసంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీ కుల గణన తప్పుల కుప్పగా మారిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో బీసీల శాతం తగ్గి ఓసీల శాతమే పెరగడమేంటని ప్రశ్నించారు. ఇక్కడే ప్రభుత్వం చిత్తుశుద్ధి అర్థమవుతున్నదన్నారు. అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపించిందని, వారిపై నెపం నెట్టి బీసీలను మరోసారి దగా చేసేందుకు సర్కారు కుట్రలకు తెరలేపిందని ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా కచ్చితంగా అమలు చేయాలని, ఆ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్, బీసీ సంఘాలు ఒక పోరాట పటిమతో 42శాతం రిజర్వేషన్లు ఇచ్చేదాకా వదిలిపెట్టేది లేదని హెచ్చరించడంతో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో వెనక్కి తగ్గారన్నారు. బీసీ కులగణన కోసం 56 ప్రశ్నలతో ప్రశావళి తయారు చేశారు. బీసీలా కాదా? రేషన్ కార్డు ఉందా, లేదా? అని అడగకుండా అనవసర ప్రశ్నలు వేసి ప్రజలను గందర గోళపరిచారు. సీఎం మొదటి నుంచే బీసీలకు వ్యతిరేకంగా ఉన్నారు. రెడ్లే సమర్థ నాయకులని స్వయంగా రేవంత్ రెడ్డి అనేక సందర్భాల్లో చెప్పారన్నారు. 2014లో కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో సమగ్ర కుటుంబ సర్వే చేస్తే బీసీలు 52 శాతం ఉందని తేలింది అని, కాంగ్రెస్ సర్వేలో కేవలం 46శాతం మాత్రమే వచ్చిందంటే అర్థం చేసుకోవచ్చు అన్నారు. అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్ పదేండ్లలో బీసీ సంఖ్య తగ్గుతుందట, ఓసీల సంఖ్య మాత్రం పెరుగుతుందట అని అడిగిన ప్రశ్నలకు ఎందుకు సమాధానం ఇవ్వకపోగా బీసీ కుల గణన తీర్మానం తూ.తూ. మంత్రంగా చేపట్టి ఢిల్లీకి పంపారన్నారు. కేంద్రానికి పంపిస్తే వాళ్లు అమలు చేయరని. కేంద్ర సహకారం లేదని ,బీజేపీపై నెపం నెట్టి మళ్లీ బీసీ రిజర్వేషన్లు తప్పించుకోవాలనే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. శుక్రవారం నాగర్ కర్నూల్ పట్టణంలో పద్మనాయక వెలమ భవన్ లో జరిగే బీసీ కుల సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరవుతున్నారని చెప్పారు. ఈ సమావేశం ద్వారా బీసీలంతా ఐక్యంగా ముందుకు సాగాలని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీసీ నాయకులు వేముల తిరుపతయ్య, కంపిండ్ల పెంటయ్య, అనమోని శ్రీశైలం, అరవింద్‌చారి, వేముల సత్యం, గడ్డపార శివ, సిద్దుల శివ, జహంగీర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివ, పార్వతుల కళ్యాణం

గద్వాల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : జిల్లాలోని నల్లకుంట కాలనీ శివాలయంలో శివరాత్రి పండుగను పురస్కరించుకుని గురువారం శివ, పార్వతుల కళ్యాణోత్సవం అట్టహాసంగా నిర్వహించారు. పెద్దఎత్తున మహిళలు, భక్తులు తరలివచ్చి శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని కనులారా తిలకించారు. 20వ, 21వ, 31వ వార్డుల నుంచి పెద్దఎత్తున మహిళలు, భక్తులు తరలివచ్చారు. తారక, రాములఆలయం చైర్మన్ పులిపాటి వెంకటేష్, జ్ఞానేశ్వరి, మాజీ కౌన్సిలర్ మహేశ్వరి, బాలాజీ, వెంకట్‌రాములు, నల్లారెడ్డి, పరమాల వెంకట్ రామిరెడ్డి, నాయ కులు ఆలూరు ప్రకాష్ గౌడ్, బొట్టు సుధాకర్, సోనీవెంకటేష్, గుమ్మడం గోపాల్, తదితరులు పాల్గొన్నారు. కొండయ్య జ్ఞాప కార్థం రాజు అన్నదానం చేశారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

ఎస్ఎల్‌బిసి టన్నెల్ పర్యటనలో అల్లంపూర్ ఎమ్మెల్యే

నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

ఇటిక్యాల ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రమాద నేపథ్యంలో అక్కడి పరిస్థితులను పరిశీలించడానికి బి ఆర్ఎస్ పార్టీ బృందంలో మాజీ మంత్రి హరీష్ రావు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు తదితరులు పరిశీలించేందుకు వెళ్తుండగా పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో మాజీ మంత్రి హరీష్ రావు, అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు నిరసనకు దిగి బైఠాయించి ఆందోళనకు దిగారు.

నందీశ్వరాలయంలో జిల్లా జడ్జి పూజలు

బిజినపల్లి, ఫిబ్రవరి 27 ప్రభతవార్త: నంది వడ్డేమాన్ నందీశ్వరాలయంలో జిల్లా జడ్జి డి. రాజేష్ బాబు ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. నందీశ్వరాలయంలో శివుడికి అభిషేకం, బిల్వార్చన, రుద్రాభిషేకం అర్చకుల వేదమంత్రోచ్చారణ మధ్య నిర్వహించారు. అనంతరం జిల్లా రాజేష్ బాబు ను ఆలయ అర్చకులు ఆశీర్వదించి సన్మానించారు.

అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

బిజినేపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: ఖానాపూర్ గ్రామానికి 24 ఏళ్ళ పాటు సర్పంచిగా సేవలందించిన కుప్పిరెడ్డి రాఘవరెడ్డి (86) అనారోగ్యంతో గురువారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు సింహా రెడ్డి, భరత్ రెడ్డిలు తెలిపారు. గ్రామ సర్పంచిగా గ్రామాభివృద్ధికి ఏనలేని కృషిచేసిన రాఘవరెడ్డి అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందడం గ్రామానికి తీరని లోటని గ్రామస్తులు ఆవేదన వెలిబుచ్చారు. రాబోయే గ్రామ ప్రజాప్రతినిధులు ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని గ్రామ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గ్రామ మాజీ సర్పంచులు రుక్మారెడ్డి, వెంకట్ రెడ్డి, తిరుపతయ్య, వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు రఘుమారెడ్డి, సురేందర్ బాబు, మాజీ ఉపసర్పంచ్ వెంకట రాములు, గ్రామస్తులు హనుమంత్ రెడ్డి, మిద్దె యాదయ్య, బాలస్వామి, వెంకట్ రెడ్డి, మస్కూరి బంగారయ్య, బాలస్వామి గౌడ్, సలాం, రవి గౌడ్ తదితరులు సంతాపం వ్యక్తం చేసిన వారిలో ఉన్నారు.

రాష్ట్రంలో బాలికల నిష్పత్తి గణనీయంగా తగ్గిపోతుంది

పోస్టర్స్ విడుదల చేస్తున్న అదనపు ఎస్పీ ఉమామహేశ్వర్

వనపర్తి క్రైమ్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : సమాజంలో రోజురోజుకు తగ్గిపోతున్న బాలికల శాతాన్ని పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టాన్ని ప్రవేశపెట్టిందని దీనిని పటిష్ఠంగా అమలు చేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వనపర్తి డిసిఆర్బి డిఎస్పి ఇన్చార్జ్ అదనపు ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయం సమావేశ భవనమంలో బేటి బచావో బేటి పడావో పథకం ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లాలోని ఆశా వర్కర్స్ ,ఏఎన్ఎం, అంగన్వాడీ టీచర్స్‌కు మహిళ శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం జిల్లాలోని అంగన్వాడి సూపర్వైజర్స్, ఆశా కార్యకర్తలకు అంగన్వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించి వారి ఆధ్వర్యంలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో బాలికల నిష్పత్తి గ

చికెన్ తినడానికి అపోహలు వద్దు

- నాగర్‌కర్నూల్‌లో చికెన్ మేళ, - స్నేహ చికెన్ గ్రూప్ ఏజీఎం జి కృష్ణారెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: చికెన్ తినడానికి అపోహలు వద్దని నిరభ్యంతరంగా చికెన్ తినవచ్చని స్నేహ చికెన్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఏజీఎం జి కృష్ణారెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ మైదానంలో చికెన్ మేళాను స్నేహ చికెన్ గ్రూప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. బర్డ్ ఫ్లూ వచ్చిందని చికెన్ తినవద్దని కొందరు ప్రచారం చేయడాన్ని ఆయన తప్పు పట్టారు. చికెన్ కానీ, గుడ్లు కానీ 70 డిగ్రీల సెల్సియస్‌వేడిలో ఉడికించే తింటే ఎలాంటి వైరస్ ఉన్న పనిచేయదని గుర్తించాలన్నారు. అపోహలు సృష్టించి చికెన్ తినవద్దని చెప్పేవారి మాటలు నమ్మవద్దన్నారు. చికెన్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వివిధ రకాల చికెన్, గుడ్లతో తయారుచేసిన ఐటమ్స్ వచ్చిన ప్రజలకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో స్నేహ చికెన్ గ్రూప్ జిల్లా బృందం లీడర్ ప్రవీణ్ , శైలెందర్ రెడ్డి లతో పాటు చికెన్ సెంటర్ల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

చికెన్ తినడానికి భారులు తీరిన పట్టణ వాసులు

అనితరసాధ్యుడు దేశభక్తుడు ఆజాద్

బిజినేపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: భారత దేశానికి స్వాతంత్రం సిద్ధించాలని అందుకోసం ఈ దేశం నుంచి బ్రిటిష్ వాళ్ళు తరిమివేయాలని కంకణం కట్టుకున్నటువంటి వీర పోరాట యోధుడు చంద్రశేఖర్ ఆజాద్ అని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలకృష్ణారెడ్డి అన్నారు. గంగారం ఉన్నత పాంశాలలో చంద్రశేఖర్ ఆజాద్ 94వ వర్ధంతిని ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రజావాగ్గేయకారుడు రాజా రామ్ ప్రకాష్ మాట్లాడుతూ నా చావు నా చేతుల్లోనే ఉంది శత్రువుల చేతిలో చావను అంటూ చిన్న నాడు చేసిన శపథం నిజం చేస్తూ పిస్తోలు తన కనతకు గురిపెట్టి పేల్చుకున్నాడు ఆజాద్ అన్నారు. పోరాడిన తీరు భారతదేశ విప్లవ చరిత్రకు వన్నె తెచ్చిన ఘటన అని భారతీయ యువత ముందు నిలిచిన మహోన్నత ఉద్యమం ఆజాద్ పోరాడిన తీరు భారతదేశ చరిత్రలో మైలురాయిగా నిలిచిపోయింది అన్నారు .భారతీయ యువత ముందు నిలిచిన ఒక మహోజ్వల సమరం చంద్రశేఖర్ ఆజాద్ పోరాటయోధుడు చరిత్ర నిలిచింది అని ఇది యువతకు స్ఫూర్తిదాయకం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధరు, రత్న శేఖర్, మహమ్మద్, అశోక్ కుమార్, కొములయ్య, శ్రీకాంత్ రెడ్డి, ఊర్మిళ విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు.

ఆజాద్ వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్న విద్యార్థులు

మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పరామర్శించిన ఎమ్మెల్యే

గద్వాల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : గద్వాల జిల్లా కేంద్రంలోని 27వ వార్డ్ చెందిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కోడిగుడ్ల సలాం ఇటీవల గుండె ఆపరేషన్ చేసుకుని డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నా రు. ధైర్యంగా ఉండాలి అన్నారు. అదే విధంగా 16 వ వార్డ్ లో 34 వ వార్డ్ చెందిన నాయకులు అన్వర్, 27వ వార్డ్ చెందిన నాయకులు ఆనంద్ కూడా ఇటీవల గుండె ఆపరే షన్ చేసుకుని డిశ్చార్జ్ అయి ఇంటికి వచ్చిన విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి ఆయన పరామర్శించిన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని డాక్టర్ చెప్పిన సూచనలు క్రమం తప్పకుండా పాటించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్ మురళి, శ్రీను, నరహరి గౌడ్, షుకుర్, మాజీ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు మజీద్, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్, నాయకులు అజయ్ ,రిజ్వాన్, మోబిన్ రామాంజనేయులు, లక్ష్మన్న, నాగేంద్ర యాదవ్, సంగాల నర్సింహులు, మధు, పరశురాముడు, శంకర్, మొయినుద్దీన్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు పోలీసువారి హెచ్చరిక

నవాబుపేట ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : వాహనదారులకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నవాపేట పోలీసు అధికారులు ఎస్ఐ విక్రమ్ వాహనదారులకు మండల ప్రజలకు పలు సూచనలు జాగ్రత్తలతో పాటు హెచ్చరికలు జారీ చేశారు. మీ వాహనాల పైన ఉన్న పెండింగ్ చలాన్లను త్వరితగతిన చెల్లించాలని నెంబర్ ప్లేట్ లేకుండా నెంబర్ లేకుండా వాహనాలు నడపరాదు ఇట్టి వాహనాల పైన చట్టపరమైన చర్య తీసుకునబడతాయని 3 ద్విచక్ర వాహనదారులం దరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలని మైనర్ పిల్ల లకు వాహనాలు ఇచ్చినచో వాహన యజమానుల పైన చట్టపరమైన చర్య తీసుకోనవడతాయని వాహనం నడిపేట ప్పుడు సెల్‌ఫోన్ వాడినచో వారిపైన చట్టపరమైన చర్య తీసుకొనబడతాయని కారులో వెళ్లేవారు సీటు బెల్ట్ ధరించి కారు నడపాలని రహదారుల పైన అతివేగంగా అజాగ్రత్తగా వెళ్ళినచో వారి పైన చట్టపరమైన చర్య తీసుకొనబడతాయని వివరించారు. ట్రాఫిక్ నియమాలపై పలు సూచన లను సలహాలు చేశారు. ప్రజలందరూ తమ వాహనాల పైన పెండింగ్ చలాన్లు అతి త్వరగా చెల్లిం చాలని ఇతర జాగ్రత్తలు పాటించవలెనని నవాబుపేట ఎస్సై విక్రం తెలియజేశారు.

నలుగురిపై కేసు నమోదు

ఇటిక్యాల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : మండల పరిధిలోని మునగాల గ్రామ శివారు ఇటిక్యాల స్టేజి సమీపంలో ప్రియాంక రెస్టారెంట్ వెనకాల నలుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్ తన పోలీస్ సిబ్బందితో అక్కడికి చేరుకుని వారిని పట్టుకోగా వారి నుండి రూ. 9 వేల 200 వందలు, పేక ముక్కలు స్వాధీనపరచుకొని పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లి నలుగురు వ్యక్తులపై గేమింగ్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేష్ తెలిపారు.

తహసీల్దార్‌కు సన్మానం

అడ్డాకుల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : అడ్డాకుల మండలం నూతన తహసిల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన కె.శేఖర్ గురువారం నాడు మండల తహసిల్దార్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు తోట శ్రీహరి, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి గంగుల విజయమోహన్ రెడ్డి, జిల్లా కిసాన్ సేల్ అధ్యక్షులు నాగిరెడ్డి, బుచ్చన్న గౌడు, వేగనాద్, రాములు, మన్యం, రఘు, శాంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

చిరుతపులి దాడిలో బర్రెదూడ మృతి

భయాందోళనలో ఆశ్రమ పాఠశాల విద్యార్థులు

లింగాల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: మండలంలోని క్యాంపు రాయవరం గ్రామ సమీపంలోని ఓ వ్యవసాయ పోలంలో చిరుతపులి దాడిలో బర్రెదూడ మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. బాధిత రైతు సూర శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. రోజు వారి మాదిరిగానే బుధవారం సాయంత్రం వ్యవసాయ పోలంలో పశువులను కట్టేసి ఇంటికి వెళ్ళారు. మరుసటిరోజు గురువారం తెల్లవారుజామున పోలంలోని పశువుల దగ్గరకు వెళ్ళి చూడగా బర్రెదూడ మృతి చెందినట్లు గమనించి, చిరుతపులి దాడి చేసినట్లుగా అనుమానంతో వెంటనే బీట్ అధికారి ఖాదర్ పాషకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న బీట్ అధికారి పంచానామా నిర్వహించగా బర్రెదూడపై చిరుతపులి దాడి చేసినట్లుగా గుర్తించారు. మృతి చెందిన బర్రెదూడ రూ. 20 విలువ ఉంటుందని బాధిత రైతు తెలిపారు. వ్యవసాయ పోలం పక్కన ఆశ్రమ పాఠశాల ఉండడంతో విద్యార్థులు భయాందోళనలకు గురౌతున్నారు. ఒకవేళ హాస్టల్‌లోకి వస్తే పరిస్థితి ఏమిటని విద్యార్థులు, గ్రామస్తులు బిక్కు బిక్కు మంటున్నారు. గ్రామానికి దగ్గరలో అటవీ ప్రాంతం ఉండడం, ఇటు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు భయాందోళనలు చెందుతున్నారు. ఈ విషయంపై ఫారెస్ట్ అధికారులు వన్య మృగాలను గ్రామాల్లోకి రాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

చిరుతపులి దాడిలో మృతి చెందిన బర్రెదూడను పరిశీలిస్తున్న బీట్ అధికారి ఖాదర్ పాషా

ఉపాధ్యాయులు సమయపాలన

తప్పనిసరిగా పాటించాలి

మండల విద్యాధికారి బషిర్ అహ్మద్

లింగాల, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: ఉపాధ్యాయులు తమ వీధిగా పాఠశాలకు తప్పనిసరిగా సమయపా లన పాటించాలని మండల విద్యాధికారి బషిర్ అహ్మద్ అన్నారు. గురువారం మండలంలోని శాయిన్ పేట,మాడాపూ ర్, బాకారం ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రకాల రికార్డులను పరిశీలించారు. తరగతి గదిలోని విద్యార్థుల సామర్థ్యా లను పరిశీలించారు. ఉపాధ్యాయులు పాఠశాలలోని ప్రతి విద్యార్థి యొక్క అపార్ ఐడి నమోదుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆయా గ్రామాల ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ సిఆర్పి పాల్గొన్నారు.

ఎస్ఎల్‌బిసీ పై మాట్లాడే నైతిక హక్కు

బీఆర్ఎస్ నాయకులకు లేదు

మొదటి పేజీ తరువాయి భాగం..

జడ్పీ స్కూల్, జూనియర్ కళశాల అభివృద్ధికి శంకుస్థాపన చేయనున్నారన్నారు. రూ.22 కోట్లతో ఐటీ టవర్ కు, రూ. 81 కోట్లతో కోర్టు కాంప్లెక్స్ నిర్మాణానికి, రాజనగరం నుంచి పెద్దమందడి రోడ్డుకు రూ.40 కోట్లతో శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ సీఎం వనపర్తిలో చదువుకున్న నేపథ్యంలో, ఆయనకు ఇక్కడి ప్రాంతంలో మంచి అనుబంధం ఉన్న కారణంగా వనపర్తి అసెంబ్లీ అభివృద్ధి కోసం రూ.721 కోట్లతో శంకుస్థాపనలు చేయబోతున్నారన్నారు. సీఎం రేవంత్ ఆయనతో చదువుకున్న వారందరితో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొననున్నారన్నారు. ఆయన ఇక్కడ ఉన్నప్పుడు పార్వతమ్మ అనే వారి ఇంట్లో ఉండి చదవుకున్నారని, వారి ఇంటికి కూడా సీఎం రాబోతున్నారన్నారు. ఎస్ఎల్‌బిసీ పై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీకి లేదని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులు తూడిమేఘారెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి లతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశం ఆయన మాట్లాడారు. మార్చ్ 2వ తేదీన వనపర్తి జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్నారని సుమారు రూ 721 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేయనున్నారని తెలిపారు. సీఎం పర్యటనను కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా పనిచేసే విజయవంతం చేయాలని కోరారు. ఎస్ఎల్‌బిసీ స్వరంగంలో జరిగిన దుర్ఘటన దురదృష్టకరం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నిరంతరం సాగునీటి ప్రాజెక్టు అధికారులతో విపత్తు నివారణ సంస్థల సమన్వయంతో ప్రమాదంలో చిక్కుకపోయినా కూలీలను వెలికి తీసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయన్నారు. రెస్క్యు ఆపరేషన్ చేసే క్రమంలో పరిస్థితులు అనుకూలించటం లేదని ఇబ్బందికరమైన పరిస్థితుల ఎదురవడంతో సహాయక చర్యలు చేపట్టెందుకు విపత్తు బృందం వెళ్లలేని పరిస్థితిలో లేదన్నారు. అందుకు నీటిని, బురదను బయటకు తరలించే ప్రక్రియ రెండు రోజుల్లో పూర్తి చేసి ఆపరేషన్ పూర్తి చేస్తామని చేస్తామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో సుమారు అరవై లక్షల కోట్లు ప్రజల పై అప్పు మోపి ఎస్ఎల్ బిసి ప్రాజెక్టు పనులను పూర్తి చేయలేని మీరు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్ఎల్‌బిసీ పనులు పూర్తి చేయడం ద్వారా వెనుకబడిన ప్రాంతమైన నల్గొండ ప్రజలకు ఫ్లోరైడ్ ప్రభావిత ప్రాంతాలకు సాగునీరు త్రాగునీరు అందించే ప్రయత్నం మొదలు పెడితే కాంగ్రెస్ ఎక్కడ పేరు వస్తుందన్న అక్కస్సుతో కాంగ్రెస్ పార్టీపై టిఆర్ఎస్ నాయకులు బట్ట కాల్చి మీద వేసే ధోరణిని ప్రదర్శిస్తున్నారన్నారు. కొండగట్టు ప్రాజెక్టు పాలమూరు కొండగట్టు ప్రాజెక్ట్ రంగారెడ్డి ప్రాజెక్టు ఉత్తర తెలంగాణ ప్రాజెక్టులలోని దుర్ఘటనలు జరిగినప్పుడు మాజీ సీఎం సీఎం కేసీఆర్ మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు ప్రాజెక్టులు తట్టు కూడా చూడలేదని కానీ సీఎం రేవంత్ రెడ్డి దుర్ఘటన జరిగిన వెంటనే మంత్రులను పురమాయించి ప్రాజెక్టులకు పంపి అక్కడ స్థితిగతులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, మార్కెట్ యార్డ్ చైర్మన్, శ్రీనివాస్ గౌడ్, గ్రంధాలయ చైర్మన్, లంకల గోవర్ధన్, తైలం శంకర్, పట్టణ అధ్యక్షుడు, చీర్ల చందర్, మాజీ మున్సిపల్ చైర్మన్, పుట్టపాకల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి

ఘనంగా స్వతంత్ర సమరయోధుల జయంతి వేడుకలు

అయిజ, ఫిబ్రవరి27 ప్రభాతవార్త : భారత స్వతంత్ర తొలి తరం విప్లవ యోధుడు చంద్రశేఖర్ ఆజాద్, నానాజీ దేశముఖ్ జయంతి వేడుకలు గురువారం పట్టణంలోని బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా వారి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వతంత్ర సమరాన్ని 20వ శతాబ్దిలో సాయుధ పోరాట బాట పట్టించిన తొలి తరం విప్లవ యోధుడు చంద్రశేఖర్ ఆజాద్ అని భరతమాతను బంధ విముక్తురాలని చేయడానికి ఆత్మ సమర్పణకు సిద్ధమయ్యా నా వ్యక్తి చంద్రశేఖర్ ఆజాద్ అని అన్నారు. ఆయన పూర్తి పేరు సీతారాం ప్రసాద్ తివారి అని 1906 జులై 23న మధ్యప్రదేశ్‌లో జన్మించారని తెలిపారు. స్వతంత్ర పోరాటంలో భాగంగా బ్రిటిష్ వారితో పోరాడుతూ శత్రువుల తూటాలకు ఆజాద్ భయపడకుండా తన రివర్ తో తానే కాల్చుకొని దేశం కోసం అమరుడయ్యారన్నారు. అలాగే మరో విప్లవకారుడు, సామాజిక రూపశిల్పి నానాజీ దేశ్‌ముఖ్ జీవిత మంతా రాష్ట్రీయ స్వయం సేవక్ ఆర్ఎస్ఎస్ కు అంకితం చేశారని ఉత్తరప్రదేశ్ లో ఆర్ఎస్ఎస్ ప్రచారకర్తగా తన ప్రయాణం మొదలుపెట్టారని ఇందులో భాగంగానే 1950లో గోరఖ్పూర్ లోని మొదటి సరస్వతి శిశువు మందిర్ ప్రారంభించారని తెలిపారు. ఇది ఇప్పుడు దేశవ్యాప్తంగా 18 వేల కంటే ఎక్కువ శాఖలుగా వికసించిందని మన దీన్ దయాల్ ఉపాధ్యాయ శాఖలో పని చేశారని తెలిపారు. అంతేకాకుండా 1970 లో ఇందిరా గాంధీ పాన్ లో అవినీతి, గందరగోళం రాజ్యమేలడంతో దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత విధుల్లోకి వచ్చారని ఉద్యమానికి దిశా నిర్దేశం, నాయకత్వం అందించాలని జయప్రకాష్ నారాయణ తో కలిసి పనిచేశారన్నారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు కంబాటి భగత్ రెడ్డి ,పట్టణ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్ ,జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు లక్ష్మణాచారి, ఆంజనేయులు, పెద్ద వెంకటేష్, భాష తదితరులు పాల్గొన్నారు.

స్వతంత్ర సమరయోధుల జయంతి వేడుకలు

అలంపూర్ ఎమ్మెల్యేకు సన్మానం

విజయ్‌కి సన్మానం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

బిజినేపల్లి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటనను పరిశీలించేందుకు వెళ్తూ బిజినేపల్లిలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగన మోని కిరణ్ ఇంటి వద్ద అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు కాసేపు ఆగారు. బిఆర్ఎస్ కార్యకర్తలు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు వాకిటి ఆంజనేయులు, బిఆర్ఎస్ నాయకులు గంగానమోని రాములు, అనిల్ గౌడ్, అనమోని శ్రీశైలం, జహంగీర్ పాల్గొన్నారు.

కోనేరులో పడిన గురుకుల విద్యార్థి కోసం ఎన్‌డిఆర్ఎఫ్ బృందం రాక

మొదటి పేజీ తరువాయి భాగం..

పరిస్థితులను తెలుసుకునేందుకు మొదటగా ఎన్‌డిఆర్ఎఫ్ బృందం ఒక సభ్యుడిని క్రేన్ సహాయంతో కోనేరులోకి పంపించారు. కోనేరులోకి వెళ్లిన ఎన్‌డిఆర్ఎఫ్ బృందం సభ్యుడు ఒక గంట పాటు పరిస్థితులను గమనించడంతో పాటు ఒమేష్ మృతదేహం కోసం ఎంత వెతికిన కూడా జాడ కనిపించకపోవడంతో తిరిగిపైకి వచ్చారు. ఆ సభ్యుడు బృందం అధికారికి, సభ్యులకు అక్కడి పరిస్థితులను తెలియజేయడంతో రిస్కీ బృందం అధికారులు ఎన్‌డిఆర్ఎఫ్ బృందం మొదట వెళ్లిన సభ్యులతో పాటు మరో సభ్యుడిని, అక్కడ ఉన్న బురద నీటిలో ఉన్న ఒమేష్ మృతదేహం వెతికేందుకు క్రేన్ సహాయంతో మళ్లీ రెండోసారి దాదాపు 100 ఫీట్ల లోతులోకి వెళ్లి ఒమేష్ మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దాదాపు 3 గంటల పాటు గాలింపు చర్యలు చేపట్టిన ఎన్‌డిఆర్ఎఫ్ బృందం సభ్యులుకు కోనేరులో దాదాపు 45 ఫిట్ల బురద ఉండడంతో వారు తీసుకెళ్లి సామాగ్రితో ఒమేష్ ఆచూకి కోసం శ్రమించారు. సాయంత్రం చీకటి పడడంతో కొద్దిసేపు లైట్ల వెలుతురులో గాలింపు చర్యలు చేపట్టిన ఫలితం లేకపోవడంతో ఎన్‌డిఆర్ఎఫ్ బృందం గాలింపు చర్యలను ఒకరోజు విరమించుకొని తిరిగి శుక్రవారం గాలింపు చర్యలు చేపట్టేందుకు ఎన్‌డిఆర్ఎఫ్ బృందం సభ్యులు నిర్ణయించుకున్నారు. అనంతరం కోనేరులోకి దిగిన ఎన్‌డిఆర్ఎఫ్ సభ్యులు తమ సామాగ్రిని తాళ్ళ సాయంతో బయటకు పంపించి సభ్యులు సైతం క్రేన్ సాయంతో బయటకు వచ్చారు. తిరిగి ఒమేశ్ కోసం గాలింపు చర్యలు శుక్రవారం ఉదయం ప్రారంభించనునట్లు వారు తెలిపారు. సహాయక చర్యలను సిఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్సై కురుమూర్తితో పాటు స్థానిక నాయకులు యెన్నం భూపతిరెడ్డి, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్, ఆలయ చైర్మన్ సందీప్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, జియాగూడ యాదవ సంఘం అధ్యక్షులు జంగయ్య యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, వైస్ చైర్మన్ అరుణ్‌నాయక్, నాయకులు పర్వత్ రెడ్డి, తదితరులు ఒమేష్ ఆచుకి కోసం సహాయక చర్యలు చేస్తున్న వారికి సహాయ సహకారాలు అందించారు. గాలింపు చర్యలు పరిశీలించిన జేసీ, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే..

వెల్దండ మండల పరిధిలోని గుండాల రామలింగేశ్వర స్వామి ఆలయ కోనేరులో నీట మునిగిన గురుకుల విద్యార్థి ఒమేష్ కోసం జరుగుతున్న గాలింపు చర్యలను జిల్లా జాయింట్ కలెక్టర్ దేవ సహాయం, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంలు సందర్శించారు. సహాయక చర్యలను ముమ్మరం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి విజతా రెడ్డి, మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, నాయకులు వెంకటయ్య గౌడ్, చల్ల మధుసూదన్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, జంగిలి ఆనంద్, నరసింహ ముదిరాజుతో పాటు తదితరులున్నారు.

పరిస్థితులను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, కొడుకు కోసం బిగాలుగా కూర్చున్న ఒమేష్ తల్లి

శాంతి నెలకొల్పేందుకు ముందుకు సాగాలి

- అందరూ మత పెద్దలు సహకరించాలి - ప్రజల రక్షణే మా ధ్యేయం - శాంతి కమిటీ సమావేశంలో ఎస్పీ డి.జానకి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: ప్రజల రక్షణే తమ ధ్యేయమని, ఎలాంటి చిన్నపాటి వివాదాలు అయినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్పీ జానకీ సూచించారు. మత పెద్దలు, యువత, వివిధ సంఘాల ప్రతినిధులంతా శాంతిని నెలకొల్పే దిశగా ముందుకు రావాలని, శాంతిని అందించాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సుదర్శన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్పీ హాజరై మాట్లాడారు. సమాజంలో శాంతి, సామరస్యం, సహనంతో కూడిన జీవన విధానం అవసరాన్ని ప్రతిపాదించారు. వివిధ మతాల ప్రతినిధులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి జిల్లాలో శాంతి, భద్రత, సహనాన్ని పెంపొందించడం. మతపరమైన కలహాలను నివారించేందుకు ప్రజలకు అవగాహన కల్పించారు. శాంతి,సామరస్యం,సహనం ఈమూడు అంశాలు మన సమాజాన్ని బలంగా ఉంచుతాయన్నారు. మహబూబ్ నగర్ జిల్లా పోలీసులు, మత పెద్దలు, ప్రజలు కలిసి పని చేస్తే మాత్రమే మత కలహాలు, అపార్థాలు తొలగిపోతాయని, ఒకరిపై ఒకరు విశ్వాసాన్ని పెంపొందించుకుని సహకరించాలని సూచించారు. ప్రజల భద్రత,సామాజిక సమగ్రతకోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. పండుగలన్నీ కూడా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, మతపరమైన వదంతులు, తప్పుడు ప్రచారాలను అరికట్టేందుకు పోలీసులు మత పెద్దల మధ్య సమన్వయం. యువత మత విద్వేషాలకు గురికాకుండా మార్గనిర్దేశం చేయాలన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా అశాంతిని రెచ్చగొట్టే వదంతులపై కట్టడి చేయాలని, సమస్యలు ఎదురైనప్పుడు పోలీసులకు ముందుగా సమాచారం ఇవ్వడం. ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ శాఖ ప్రజల భద్రత, శాంతి, సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. .సమావేశంలో అదనపు ఎస్పీ రాములు, డిఎస్పి వెంకటేశ్వర్లు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్, మహబూబ్ నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గాంధీ నాయక్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్, ఇతర పోలీసు అధికారులు, మత పెద్దలు, ప్రజా సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు హాజరయ్యారు.

మాట్లాడుతున్న ఎస్పీ జానకీ

డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ప్రాక్టీస్ చేయండి

- ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ ను ప్రాక్టీస్ చేయాలని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ సూచించారు. ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ పట్టణం లోని, ఎదిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ తో కలిసి ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గౌరవ ఎమ్మెల్యే మహబూబ్ నగర్ ను అన్ని రంగాల్లో మొదటి స్థానంలో ఉంచాలనే సంకల్పంతో ఉన్నారని, అందుకే తన సొంత నిధులతో మహబూబ్ నగర్ నియోజకవర్గంలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్నారని ఆయన చెప్పారు. మాజీ మున్స

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

పోలింగ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే

మనూర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: మండల కేంద్రమైన మనూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గురువారం పరిశీలించారు. ఓటర్లకుఇబ్బందులు కల్గకుండా చూడాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు దిగంబర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, పురంజన్, సుభాష్‌రావు పాటిల్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సిద్దరెడ్డి, బిరదర్‌దత్తు, శ్రీకాంత్, సాయిలు, విజయ్‌కుమార్, వినోద్‌కుమార్, అమృత్, అశోక్‌రావు, విష్ణువర్ధన్‌రెడ్డి, శంకరపప, ఖలేద్ పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న కార్పొరేటర్

ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకున్న కార్పొరేటర్ దంపతులు

రామచంద్రాపురం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలు గురువారం రామచంద్రాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రశాంతంగా ముగిసాయి. ఎన్నికలను పురస్కరించుకుని భారతీ నగర్ కార్పోరేటర్ వెన్నవరం సింధూ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి ఓటుహక్కును సద్వినియోగం చేసుకున్నారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జడ్పీహెచ్ ఎస్‌లో గురువారం నిర్వహించిన పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మండలంలో 252 మంది పట్టభద్రులు ఓటు హక్కును కలిగి ఉండగా 175 మంది, ఉపాధ్యాయులు10 మంది ఉండగా 10 మంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. పోలింగ్ ప్రశాంతంగా ముగిసేలా డిఎస్‌పి వెంకట్‌రెడ్డి పర్యవేక్షించారు.

చిన్నశంకరంపేటలో...

ఓటు హక్కును వినియోగించుకున్న ఎమ్మెల్యే రోహిత్ రావు

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మెడక్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రంలో పట్టబద్రులు, ఉపాధ్యాయులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ ప్రక్రియను ఆర్డీవో రమాదేవి హసీల్దార్ మన్నన్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఏసీపీ మహెందర్‌రెడ్డి పోలింగ్ సరళిని పరిశీలించారు. మెడక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు ఓటుహక్కును వినియోగించుకున్నారు. మెడక్ ఎమ్మెల్సీ స్థానానికి గాను జరిగిన ఎన్నికల్లో 565 మంది పట్టబద్రులు ఉండగా 395 మంది ఓటు వేశారని, ఉపాధ్యాయ ఓటర్లు 41 మందికిగాను 40 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల నిర్వహణ అధికారి ఝాన్సి తెలిపారు. ఉపాధ్యాయులు 98 శాతం, పట్టభద్రులు 69.91 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఆమె తెలిపారు.

జిన్నారంలో పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన నీలం మధు

పటాన్‌చెరు, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త: ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జిన్నారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ కేంద్రాన్ని కాంగ్రెస్ నాయకులు నీలం మధు పరిశీలించారు. పోలింగ్ తీరును అడిగి తెలుసుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తమ అమూల్యమైన ఓటు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దాసరి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బొల్లారం మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి, కార్మిక సంఘం నాయకులు వరప్రసాద్ రెడ్డి, నాయకులు రాజు గౌడ్, నారబోయిన శ్రీనివాస్, సుంకరబోయిన మహేష్, వీర్నల సత్యనారాయణ, శ్రీశైలం,వెంకటేశ్, అశోక్, నారాయణ రెడ్డి, వెంకటేశ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులకు విద్యార్హత తప్పనిసరి చేయాలి

నవభారత్ నిర్మాణ్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టు శ్రీధర్

ఓటు హక్కు వినియోగించుకున్న మెట్టు శ్రీధర్

పటాన్‌చెరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుహక్కును నవభారత్ నిర్మాణ్ యువసేన అధ్యక్షుడు మెట్టు శ్రీధర్ వినియోగించుకున్నారు. భవిష్యత్‌లో ప్రజాప్రతినిధు లకు విద్యార్హత తప్పనిసరి చేసేవిధంగా వ్యవస్థలో మార్పులు తీసుకు రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. స్వాతంత్ర్యనంతరం అక్షరాస్యులు తక్కువగా ఉండటం వల్ల ప్రజాప్రతినిధులకు విద్యార్హత తప్పనిసరి చేయలేదని, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వాలు ఈ అంశంపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. తాము ఎటువంటి పత్రాలపై సంతకం చేస్తున్నామో తెలియని పరిస్థితుల్లో కొంతమంది ప్రజాప్రతినిధులు ఉండటం ఇబ్బందికరమని మెట్టు శ్రీధర్ పేర్కొన్నారు.

మండలంలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

సిర్గాపూర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. మండలంలో 314 మంది పట్టభద్రులు ఓటు హక్కు పొంది ఉండగా 225మంది, ఉపాధ్యాయులు29 మంది ఓటు హక్కు కలిగి ఉండగా 28 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు.

సిర్గాపూర్‌లో ఓటు వేసిన పట్టభద్రులు

బండ్ల ఊరేగింపు దృశ్యం

అమ్మవారికి బోనాల ఊరేగింపు దృశ్యం

వన జాతరకు...జన హారతి

-2వ రోజు ఘనంగా బండ్ల ఊరేగింపు.. శివమెత్తిన శివసత్తులు బోనమెత్తి పూనకాలు

పాపన్నపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: మంజీర నీటి సవ్వడులు...కాడెడ్ల గజ్జల సప్పుళ్లు... డప్పుల దరువులు..శివసత్తుల ఆటలు..పోతురాజుల గావుకేకలతో ఏడుపాయల కొండకోనలు దుర్గమ్మ నామస్మరనతో దద్దరిలుతోంది.మూడురోజుల జాతరలో ముఖ్య ఘట్టమైన బండ్ల ఊరేగింపు గురువారం ఘనంగా కొనసాగింది.

పోతురాజుల గావుకేకలు-బోనాలతో నృత్యాలు...

పోతురాజుల నృత్యాలు కనువిందు చేశాయి. శివ సత్తుల గజ్జెలతో ఆలయ పరిసరాలు దద్దరిల్లాయి. అమ్మవారి ఆలయం ముందు తిప్పే బండ్లను రవికలు, చీరలు, కొబ్బరి మట్టలు, దేవతామూర్తుల చిత్ర పటాలు, రంగు రంగు మెరుపు కాగితాలతో అందంగా అలంకరంచి చూపురులను ఆకట్టుకునేలా ఊరేగింపు నిర్వహించారు. బొనాలు భక్తులను ఆకటుకున్నాయి. ఉదయం భక్తులు మంజీర పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి భక్తులు పెద్దసంఖ్యలో చేరుకున్నారు.

కనుల పండువగా బండ్ల ఊరేగింపు...

ఆలయ మహాజాతర ఉత్సవాల్లోభాగంగా రెండవ రోజు బండ్ల ఊరేగింపు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. పాపన్నపేట సంస్థానాధీశుల బండికి ఆలయ అధికారులు స్వాగతం పలకగా బండి వెనక 110 బండిఉండగా ఎడ్లబండ్ల ముందు డప్పు చప్పుళ్లకు అనుగుణంగా యువకులు చిందులేస్తూ దుర్గమ్మను స్మరిస్తూ లక్షలాది మంది భక్తులు మధ్య బండ్ల ఊరేగింను నేత్రపర్వంగా కొనసాగింది. బండ్ల ఊరేగింపులో నాయకులు శెట్టి శ్రీకాంత్, ఆకుల శ్రీనివాస్, గురుమూర్తిగౌడ్, కిషన్‌రెడ్డి, నరేదర్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సుంకరి కిష్టయ్య, దోసని సంగమేష్, భూమాగౌడ్, రవీందర్, రవి పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కళా ప్రదర్శన...

జాతర ఉత్సవాల్లో భాగంగా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కళా ప్రదర్శన భక్తులను కనువిందు చేసింది. కళాకారులు జానపద సంస్కృతి అద్దంపట్టే విధంగా పాటల రూపంలో నృత్యాలుచేస్తూ పాడిన పాటలకు భక్తులు ఈలలు వేస్తూ నృత్యాలు చేస్తూ కళాకారులను ప్రోస్తాహించారు.

దుర్గామాతను దర్శించుకున్న ఎమ్మెల్సీ...

ఎమ్మెల్సీ దంపతులకు ఇఓ చంద్రశేఖర్ ఘనంగా స్వాగతం పలికారు. అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా వరు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఎమ్మెల్సీ దంపతులు ఆశీర్వచనాలు చేసి తీర్థప్రసాదాలు అందచేయగా ఇఓ చంద్రశేఖర్ శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్సీ వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, పాలక మండలి మాజీ చైర్మన్ బాలాగౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లింగారెడ్డి, గంగారెడ్డి గారి సాయిరెడ్డి, బావాపారావు, సంజీవరెడ్డి, మహిపాల్‌రెడ్డి ఉన్నారు.

భారీ బందోబస్తు...

మూడు రోజుల పాటు కొనసాగే జాతర ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు 1000 మంది పోలీసులతో, 220 సిసి కెమెరాలతో డేగ కన్నులతో భారీ బందోబస్తు, నిఘా నిర్వహించారు. మెడక్ ఎస్‌పి ఉదయ్‌కుమార్‌రెడ్డి ఎప్పటికప్పుడు జాతరను పర్యవేక్షిస్తూ పోలీసు అధికారులను అప్రమత్తం చేస్తూ ఉన్నారు. డిఎస్‌పి ప్రసన్నకుమార్ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లను క్షుణంగా పరిశీలిస్తున్నారు.

నేడు రథోత్సవం...

మూడు రోజుల జాతర ఉత్సవాల్లో భాగంగా చివరి రోజైన శుక్రవారం రథోత్సవ కార్యక్రమం నేత్ర పర్వంగా కొనసాగుతోంది. రథాన్ని రంగు రంగు కాగితాలతో విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించి రాత్రికి రథాన్ని ఆలయ పరిసరాల్లో ఊరేగింపు నిర్వహిస్తారు.

అల్లాదుర్గంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ మల్లయ్య

అల్లాదుర్గంలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

అల్లాదుర్గం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. పాఠశాలలో పోలింగ్ జరుగుతున్న తీరును తహసీల్దార్ మల్లయ్య పరిశీలిస్తూ వచ్చారు. మండలంలో 447మంది పట్టభద్రులు ఓటుహక్కు కలిగి ఉండగా 328 మంది ఓటు హక్కును, 11 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు పొంది ఉండగా 11 మంది తమ ఓటును వినియోగించుకున్నారని తహసీల్దార్ వివరించారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా ఎఎస్ఐ తుకారాం తన సిబ్బందితో తగు చర్యలు తీసుకున్నారు.

ఖేడ్‌లో...

ఎన్నికలసరళిని పరిశీలిస్తున్న అదనపుఎస్పీ సంజీవరావు, డిఎస్‌పి వెంకట్‌రెడ్డి

నారాయణఖేడ్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: పట్టణంలో గురువారం పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ప్రశాంతంగా ముగిసాయి. డివిజన్‌లో పట్టభద్రులు 224 ఉండగా 212 మంది (మనూర్‌లో 16 మందికి 15 మంది, కంగ్టిలో 38 మందికి 35 మంది, కల్హేర్‌లో35 మందికి 35 మంది, సిర్గాపూర్‌లో 29 మందికి 28 మంది,నాగల్‌గిద్దలో 10 మందికి 10 మంది, నిజాంపేట్‌లో 23 మందికి 23 మంది) ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 3577 మంది ఉపాధ్యాయులకు గాను 1681 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా డిఎస్‌పి వెంకట్‌రెడ్డి, సిఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ శ్రీశైలంలు తమ సిబ్బందితో తగు చర్యలు తీసుకున్నారు.

ఓటు హక్కును వినియోగించుకున్న నరోత్తం

జహీరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నరోత్తం తన ఓట హక్కును వినియోగించుకున్నారు.



ఓటు హక్కును వినియోగించుకుంటున్న మాజీ చైర్మన్ నరోత్తం



మనూర్‌లో ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న మాజీ ఎంపి బిబి పాటిల్

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి విజయం తథ్యం

-మాజీ ఎంపి బిబి పాటిల్

మనూర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: గురువారం జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి సి అంజిరెడ్డి విజయం సాధించడం తథ్యమని మాజీ ఎంపి బిబి పాటిల్, బిజెపి జిల్లా అధ్యక్షురాలు సి గోదావరిలు అన్నారు. మండల కేంద్రమైన మనూర్‌లో కొనసాగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని బిబి పాటిల్, గోదావరిలు పరిశీలించారు.ఈ సందర్భంగా బిబి పాటిల్, గోదావరిలు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోది చేసిన సంక్షేమ పథకాలు బిజెపి అభ్యర్థులను గెలిపించనున్నాయన్నారు.

పోలింగ్ సరళిని పరిశీలించిన ప్రముఖులు

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న మాజీ మంత్రి చంద్రశేఖర్

జహీరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: గురువారం జహీరాబాద్‌లో జరిగిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సరళిని మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్, మాజీ ఎంపి బిబిపాటిల్ గురువారం వేర్వేరుగా పరిశీలించారు. ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరిగేందుకు నాయకులు కృషి చేశారు.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

రామచంద్రాపురం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించి ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. 2026 మంది పట్టభద్రులకు గాను 1484 మంది, 145 మంది ఉపాధ్యాయులకు గాను 124 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా పోలీసులు, రెవిన్యూ అధికారులు తగు చర్యలు తీసుకున్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బారులు తీరిన పట్టభద్రులు

అందోలులో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

జోగిపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: ఉపాధ్యాయ, పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు అందోలులో ప్రశాంతంగా జరిగాయి. అందోలు డివిజన్ పరిధిలో మొత్తం ఐదు పట్టబద్రులకు, నాలుగు ఉపాధ్యాయ ఎమ్మెల్సీలకు సంబంధించి మండల కేంద్రాల్లో పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. అందోలు నియోజకవర్గం పరిధిలోని అందోలు, పుల్కల్, చౌటకూరు, వట్‌పల్లి మండలాల్లో పట్టబద్రుల ఓటర్లు 2437 మంది ఉండగా, ఉపాధ్యాయ ఓటర్లు 185 మంది ఉన్నారు. కాగా గురువారం ఉదయం 8 గంటలకే పోలింగ్ ప్రారంభం కాగా ఓటుహక్కును వినియోగించుకునేందుకు ఎక్కువమంది వచ్చారు. అయితే మధ్యాహ్నానికి పోలింగ్ ప్రక్రియ మందగించి, తిరిగి చివరి గంటలో పుంజుకుంది. అందోలులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పట్టబద్రుల నియోకవర్గానికి సంబంధించి ఒక బూత్‌లో ఎక్కువ మంది ఓటర్లు ఉండటంతో ఓటుహక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు ఇబ్బందిపడ్డారు. ఈ బూత్‌లో నాలుగు గంటల సమయం ముగిసినప్పటికీ ఇంకా వందమంది ఓటర్ల వరకు లైన్లో నిల్చుని ఉన్నారు. దీంతో గేట్లు మూసివేసి లోపల ఉన్నవారికి నెంబర్లువేసి ఓటు హక్కు వినియోగించుకునేందుకు చిట్టీలు ఇచ్చారు. మొత్తానికి అందోలులో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఇక్కడ పట్టబద్రుల నియోజకవర్గానికి సంబంధించి 76.08శాతం, ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి సంబంధించి 91.89శాతం ఓటింగ్ నమోదైంది.

నంది వాహనంపై ఊరేగిన శివపార్వతులు

నారాయణఖేడ్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: పట్టణ శివారులోని కాశీనాథ ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం సాయంత్రం నంది వాహన సేవపై శివపార్వతులను ఊరేగింపు బ్రహ్మశ్రీ గురురాజ్‌శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఊరేగింపు అనంతరం శివపార్వతుల కళ్యాణోత్సవం కనుల పండువగా కొనసాగింది. మహాశిరాత్రి రోజు రాత్రి జాగరణ చేసి శివపార్వతులను స్మరిస్తే బోళా శంకరుడి కృపకు పాత్రులవుతారని పరోహితులు గురనాథ్‌శర్మ పేర్కొన్నారు.

ఘనంగా శివపార్వతుల కళ్యాణోత్సవం

నారాయణఖేడ్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని పంచగామలో గురువారం పీఠాధిపతి కాశీనాథ్ బాబ సమక్షంలో శివపార్వతుల కళ్యాణోత్సవం నేత్ర పర్వంగా కొనసాగింది. కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తుల శివ నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. అర్చకులు వేదమంత్రాలు వల్లిస్తుండగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నారాయణఖేడ్ ప్రజలతో పాటు పరిసరాల గ్రామాలు, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు చేరుకుని కళ్యాణోత్సవాన్ని కనులారా వీక్షించారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

సిర్గాపూర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: మండల పరిధిలోని చీమల్‌పాడ్ గ్రామానికి చెందిన బావుగే నీలమ్మ అనారోగ్యానికి గురైనట్లు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సిఎంఆర్ఎఫ్ పథకంలో రూ. 14,500 మంజూరు చేయించి గురువారం బాధిత కుటుంబ సభ్యులకు చెక్కును అందచేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహారెడ్డి శ్రేయరెడ్డి, నారాయణఖేడ్ మాజీ జడ్పీటిసి సభ్యులు లక్ష్మీబాయి రవీందర్ నాయక్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు నగేష్ సేట్, టిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్, కురుమ సంఘం తాలుకా ఉపాధ్యక్షులు మల్గొండ, పార్టీ మండల యువత అధ్యక్షులు మచ్చందర్, నాయకులు బసవరాజ్, చింటూ నరేష్‌లు పాల్గొన్నారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

శివ్వంపేట, ఫిబ్రవరి 27(ప్రభాతవార్త) : సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పేద కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తుందని మాజీ జిల్లా కోఫ్షన్స్ సభ్యులు మాన్సూర్ అన్నారు. మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన పోచ గౌడ్‌కు మంజూరైన రూ. 51 వేల చెక్కు, రత్నాపూర్ గ్రామానికి చెందిన పోచయ్యకు రూ. 17,500 చెక్కును బాధిత కుటుంబానికి జిల్లా కోఫ్షన్స్ మాజీ సభ్యుడు మాన్సూర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కల్లూరి ముత్యాలు, ఆకుల శ్రీనివాస్, రామ్‌చంద్రర్‌గౌడ్, బోగ్గుల యాదగిరి, నువ్వుల దశరథ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఓం ప్రకాష్

నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా మండల పరిధిలోని ఊట్‌పల్లి గ్రామానికి చెందిన సామాజిక సేవకర్త, రక్తదాత డిఓం ప్రకాష్‌ను నియమించారు. జిల్లాలో మానవ హక్కుల ఉల్లంఘన జరిగితే బాధితులకు అండగా ఉంటానని ఓం ప్రకాష్ హామి చేశారు. జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ నవోదయ సిద్దుకు, అందుకు సహకరించిన క-ఆర్డినేటర్ డాక్టర్ దిబ్గే బాబురావు, సంయుక్త కార్యదర్శి కోటారి నర్సింలులకు ఓం ప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు.

ఉద్యోగ భవిష్య నిధిపై అవగాహన

కంది, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఇంద్రకరణ్ పారిశ్రామికవాడలో ఆరబిందో రీసెర్చ్ సెంటర్-2 (ఈపీఎఫ్ఓ)లో గురువారం ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ పింఛన్ల విభాగం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈపీఎఫ్ఓ ప్రాంతీయ కన్వీనర్ విశాల్ అగర్వాల్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనంతరం భవిష్య నిధి సంస్థ ఎప్పుడూ అండగా ఉంటుందని, ఆయా పరిశ్రమల్లో పని చేస్తున్న ఉద్యోగ విరమణ పొందిన వారికి అదే రోజు పెన్షన్ పత్రాలు అందచేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఈపీఎఫ్ఓ అధికారి శ్రీదేవి, ఆయా సంస్థల హెచ్ఆర్ మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే శారీరక,మానసీక ఉల్లాసం : ఎస్ఐ

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త: ఆటలతో మానసీక,శారీరక ఉల్లాసం సాధ్యమవుతుందని స్థానిక ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు. గురువారం మండల పరిధి రుద్రారంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. గ్రామంలో సంగమేశ్వర ఆలయ ఉత్సవాల్లో భాగంగా క్రికెట్ టోర్నమెంట్‌నునిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచి లక్ష్మణ్, ఎంపీటీసీ సభ్యుడు శివకుమార్, నిర్వాహకులు పాశ, ప్రవీణ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

-ఒంటరైన కుమార్తె

పుల్‌కల్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: ద్విచక్ర వాహనం నుంచి కింద పడి తీవ్రగాయాలై ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ వివాహిత మహిళ మృతి చెందిన సంఘటనకు సంబంధించి ఎస్ఐ క్రాంతి కుమార్ పాటిల్ కథనం ప్రకారం ఇలా ఉన్నాయి. చౌటకూరు మండలం బొమ్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బొమ్మరాజు శోభ (41) జోగిపేటల కిరాణ సమాగ్రి తీసుకుని తన బంధువుల బైక్‌పై స్వగ్రామానికి వస్తున్న క్రమంలో చౌటకూరు మండల శివారులోని ఇటుకబట్టి వద్ద బైక్ అదుపుతప్పగా ప్రమాదంలో శోభకు తీవ్ర గాయాలయ్యాయి. సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ శోభ తిరిగిరాని లోకాలకు చేరిపోయిందన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కొల్చారం, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త: మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి గ్రామ శివారులోగల ఏడుపాయల దేవస్థానానికివెళ్లే మొదటి వంతెన ఎడమ వైపు ఫుట్‌పాత్‌పై ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం గురువారం లభ్యమైంది. అతడి వయస్సు 35 నుండి 40 సంవత్సరాలు ఉంటుందని, ఒంటిపై బూడిద రంగు ఫుల్ షర్టు, బ్లూ కలర్ జీన్స్ పాయింట్, చాక్లెట్ కలర్ డ్రాయర్ ఉందని పోలీసులు తెలిపారు. కుడి చేయికి పసుపు పచ్చని, ఎరుపురంగు దారం ఉందని వివరించారు. పోతంశెట్టిపల్లి పంచాయతీ సెక్రెటరీ అరుధంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహమ్మద్ గౌస్ తెలిపారు. అతడి ఆచూకీ తెలిసిన వారు 8712657919, 8712657916 నెంబర్‌లలో తెలపాలని కోరారు.

చెరువులో పడి మహిళ మృతి

చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త: ప్రమాదవశాత్తు చెరువులో పడి మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధి సూరారం గ్రామంలో గురువారం జరిగింది. ఎస్ఐ నారాయణగౌడ్ కథనం ప్రకారం... ఇదే గ్రామానికి సావిత్రి(39), బుధవారం సాయంత్రం గ్రామ శివారులోని పెద్ద చెరువు వద్దకు బట్టలు ఉతకడానికి వెళ్లి రాత్రి అయినప్పటికి ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చెరువు దగ్గరికి వెళ్లి చూడగా నీటిలో సావిత్రి మృతదేహం వారికి లభ్యమైంది. ప్రమాదవశాత్తు సావిత్రి నీటిలో పడి మృతి చెందిందని భర్త దుర్గయ్య ఫిర్యాదు మెరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రామాయంపేటలో 72 శాతం పోలింగ్

రామాయంపేట, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త : మండల కేంద్రంలో పట్టభద్రులు, ఉపాధ్యా